విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 12, ఏప్రిల్ 2025

పోలీసుల వేధింపులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య..

విశాలాంధ్ర-తాడిపత్రి: పోలీసుల వేధింపులు తాళలేక మెయిన్ బజార్‌లోని బర్కత్ జ్యువెలరీ యజమాని ఎన్.చిన్న గౌసుల్లా శుక్రవారం పట్టణ పోలీసుస్టేషన్ ఎదుట సైనేడ్ తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, నలుగురు ఆడపిల్లలు ఉన్నారు. మృతుడు ఎన్.చిన్న కౌసుల్లాకు ఒక వ్యక్తి తన షాపుకు వచ్చి 2 తులాలు బంగారు అమ్మడు. రెండు తులాల బంగారం అమ్మిన వ్యక్తి ఒక ప్రైవేట్ ఫైనాన్స్‌లో పది తులాలు బంగారు తనఖా పెట్టాడు. మరల ప్రైవేట్ ఫైనాన్స్‌లో తనఖా పెట్టిన పది తులాలను బయటికి తెచ్చి ఎన్. చిన్న కౌసుల్లాకు రెండు తులాలమ్మి మిగతా 8 తులాలు ఎక్కడ అమ్ముకున్నాడో తెలియదు. కానీ పోలీస్ స్టేషనుకు వచ్చి రెండు తులాలు అమ్మిన వ్యక్తి ఎన్.చిన్న గౌసుల్లాకు 10 తులాలు అమ్మినట్లు చెప్పారు. ఈ విషయంపై ఇరువురు ఎస్సై వద్దకు వెళ్లారు. మీరు మీరు మాట్లాడుకొని పంచాయితీ చేసుకోవాలని ఎస్సై సలహా ఇచ్చారు. అలాగే ఒక కానిస్టేబుల్ మృతుడు ఎన్. చిన్న గౌసుల్లాను దుర్భాషలాడినట్లు విశ్వసనీయ సమాచారం. పోలీస్‌స్టేషన్‌కు వస్తే న్యాయం జరగాలి కానీ తనని దుర్భాషలాడాడని మనస్థాపం చెంది ఎన్.చిన్న కౌసుల్లా పోలీస్‌స్టేషన్ ఎదుట సైనేట్ తాగి అక్కడికక్కడే మృతి చెందినట్లు పట్టణవాసులు తెలిపారు. ఈ విషయంపై వివరణ కోరేందుకు విశాలాంధ్ర సిఐ సాయి ప్రసాద్‌కు ఫోను చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

అధైర్య పడొద్దు..

- వడగళ్ల బాధిత రైతులకు ప్రభుత్వ విప్ కాలవ అభయం

విశాలాంధ్ర, బొమ్మనహాళ్ : అకాల వర్షం, వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటకు ప్రభుత్వం నుండి పరిహారం అందేలా చేస్తానని, ఎవ్వరూ అధైర్య పడొద్దని రైతన్నకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా ఇచ్చారు. కనేకల్లు, బొమ్మనహాల్ మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను శుక్రవారం అధికారులతో కలిసి సందర్శించారు. ఎకరానికి రూ.17, రూ.18వేలకు కౌలుకు తీసుకుని పంట వేశామని, పంట ఖర్చులు కలుపుకొని ఎకరానికి దాదాపు రూ.65వేల వరకు నష్టపోయి ఆర్థికంగా కోలుకోలేని దెబ్బతిన్నామని బొమ్మనహాల్ మండలం శ్రీధర గట్ట, గోనేహాల్, కనేకల్లు మండలం ఎర్రగుంట, గోపులపురం, ఓబుళాపురం, గనిగెర తదితర గ్రామాల రైతులు ఎమ్మెల్యేకి మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం దయతలచి ఆదుకోకపోతే కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారుతుందని రైతులు కుబేర, రాజేశ్వరప్ప, శివలింగప్ప, వడ్డే రామరాజు కన్నీటి పర్యంతమయ్యారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు కన్నీరు తప్పక తుడుస్తోందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. సాధారణంగా 30శాతం పైపడి పంట దెబ్బతింటే పరిహారానికి అర్హత ఉంటుందని, ఐతే ఇక్కడ వందశాతం పంట దెబ్బతిందన్నారు. జరిగిన నష్టంపై ఈరోజే అధికారుల ద్వారా ప్రాథమిక నివేదిక ఉన్నతాధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి అచ్చెన్నాయుడుకు అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లి నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఆయన వెంట రెవిన్యూ అధికారులు, ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కేశవరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి జగన్నాథ్‌రెడ్డి, విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, టీడీపీ నాయకులు పయ్యావుల అనిల్, పయ్యావుల మోహన్ ఉన్నారు.

బెలుగుప్ప.. మండలంలో 120ఎకరాల్లో మొక్కజొన్న 15 ఎకరాల్లో అరటి 5ఎకరాల్లో బొప్పాయి పంటలు నెలవాలయి. లక్షల్లో నష్టం జరిగింది.. ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులుహనుమంతరాయుడు కోరారు

నేలకొరిగిన వరి, మొక్కజొన్న, అరటి

విశాలాంధ్రబొమ్మనహాల్... : వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. గురువారం రాత్రి బొమ్మనహాల్ మండలంలో ఈదురుగాలులు, వడగండ్లకు శ్రీధరఘట్ట, గోనేహాళ్, లింగదహాల్, ఉద్దేహాల్, ఉప్పర హాల్, దేవగిరి తదితర గ్రామా లలో వేల ఎకరాల్లో కోత దశకు వచ్చిన వరి మొక్కజొన్న పంటలు నేలవాలాయి. కల్లాల్లో ఆరబోసుకున్న మొక్కజొన్న పడిసి పోయాయి. శ్రీధరఘట్ట, గోనెహాల్, లింగదహాల్, బందూరు నాలుగు గ్రామాల్లో 208 మంది రైతులు 1005 ఎకరాల్లో ఇష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచన ప్రకారం ప్రభుత్వానికి నివేదిక పంపించారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

విశాలాంధ్ర గుంతకల్లు: ఈ నెల 26, 27, 28 తేదీలలో కడప నగరంలో నిర్వహించనున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్‌నాయక్ పిలుపు నిచ్చారు. కరపత్రాలను పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పైన విద్యార్థులను సైదాంతికంగా తయారు చేసేందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి, బ్రిటిష్ వారికి పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండపడ్డారు.. ప్రతి బిడ్డకు రూ.15వేలు ఇస్తామని చెప్పి కాలయాప చేస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థులు 10 లక్షలకు పైగా సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేక ఇంట ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3580 కోట్లు పెండింగ్‌లో ఉంటే సంక్రాంతి కానుకగా 788 కోట్లు మాత్రమే ప్రకటిస్తే మిగతా డబ్బులు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించారు. మాకు కావాల్సింది 788 కోట్లు కాదు చంద్ర బాబు నాయుడు 3580 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రోహిత్ శివమని డిగ్రీ కళాశాల కార్యదర్శి సమీర్ పట్టణ ఉపాధ్యక్షులు శిక్షావలి పట్టణ డిగ్రీ కళాశాల నాయకులు రాజు, జయరాం, హరిమనోహర్, తేజ, రోహిత్, తరుణ్ ,ఆఫ్రిన్, మహాలక్ష్మి, నందిని, ప్రణీత పాల్గొన్నారు.

అత్యాచారాలు, దాడులు అరికట్టాలి

విశాలాంధ్ర-బ్యూరో

అనంతపురం: ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి గర్ల్స్ సమ్మేళనం విజయవాడలో దాసరి నాగభూషణం రావు భవనంలో ఏప్రెల్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లాకు చెందిన రాధా జ్యోతిని రాష్ట్రస్థాయి గర్ల్స్ కోకన్వీనర్ తో పాటు రాష్ట్ర గర్ల్స్ కమిటీ సభ్యులుగా అనంతపురం జిల్లా నుంచి మౌళి చందనాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాలికల కో-కన్వీనర్ రాధా జ్యోతి, కమిటీ సభ్యులు మౌళి చందనాలు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై హత్యాచారాలు దాడులు అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా విద్యార్థినిలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా త్వరలో ఆందోళన చేపడుతామన్నారు. 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు రూ.1500 ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం..

విశాలాంధ్ర, పామిడి : స్థానిక వాసవి కళ్యాణ మండపం (అమ్మవారి శాల)లో ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీం తెలిపారు. కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణ బాధ్యత

విశాలాంధ్ర -రాయదుర్గం : పర్యావరణ పరిరక్షణ కాపాడం అందరి బాధ్యత అని ఎన్‌సీసీ అభ్యర్థులు అన్నారు. స్థానిక కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ యూనిట్, రాయదుర్గం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ నగరవనంలో. ప్లాస్టిక్ చెత్తను ఏరివేసి వాటిని దూరంగా పూడ్చి పెట్టారు. నగరవణంలో ప్రతి అభ్యర్థి ఒక మొక్క పెంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ రేంజ్ అధికారి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ యూనిట్ బృందానికి సామాజిక స్పృహ ఉండడం అభినందనీయమని అన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రాప్తాడు : మండలంలోని హంపాపురం సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ వర్కు ఉన్నందున శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈఈ శివప్రసాద్ నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాప్తాడు, గంగలకుంట, అయ్యవారిపల్లి, లింగనపల్లి, గాండ్లపర్తి, ప్రసన్నాయపల్లి, హంపాపురం, గొందిరెడ్డి పల్లి, పుల్లలరేవు, రామనేపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఆస్తి పన్నుపై వడ్డీ రాయితీ

విశాలాంధ్ర-తాడిపత్రి: గత సంవత్సర ఆస్తి, నీటి పన్ను పై 50 శాతం వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ పేర్కొన్నారు. బకాయిదారులకు మార్చి 31 మున్సిపల్ పన్ను చెల్లించిన వారికి వడ్డీ శాతం రాయితీ కల్పించిందని.. ఈ గడువును ఏప్రిల్ 30వ తారీఖు వరకు పొడిగించారని చెప్పారు.

మోసం చేసిన సైబర్ నేరగాళ్లు

విశాలాంధ్ర, బెలుగుప్ప : మండల కేంద్రంలోని మహిళా రైతు నిర్మల సైబర్ నేరగాళ్ల మోసంతో సుమారు 99 వేల 460 రూపాయలు మోసపోయినట్లు వెలుగులోకి వచ్చింది రెండు రోజుల క్రితం కందులు విక్రయించగా వచ్చిన డబ్బు బ్యాంకులోకి జమ కావడంతో ఉదయం బ్యాంకు వెళ్లి డ్రా చేసుకోవడానికి వెళ్లిన అప్పటికే సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాలోకి వెళ్లినట్టు తెలిసింది దీనిపై బాధిత మహిళ నిర్మల పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసి దర్యాప్ చేపట్టారు.

నేడు సంగమేశ్వరుని రథోత్సవం

విశాలాంధ్ర.కూడేరు: మండల కేంద్రంలో. వెలసిన.జోడు లింగాల శ్రీ సంగమేశ్వరస్వామి రథోత్సవం శనివారం జరిగే శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మడక తేరు ప్రారంభమవుతుందని, శనివారం ఉదయం ఏడు గంటలకు రుద్రాభిషేకం, తుదపరి ఉదయం 9 గంటలకు మృత్యుంజయ హోమం నవగ్రహ హోమము గణపతి హోమము ఉదయం 10:50 గంటలకు పూర్ణాహుతి చైతన్య నక్షత్రమున ఉదయం 11. 5 నిమిషములకు నూతన రథముతో జరుగుతుందని, అలాగే గోధులి (సాయంత్రం) సమయంలో 5.30లకు స్వామి రథోత్సవం ఉంటుందని ఈఓ రమేష్ బాబు తెలియజేశారు,

ఎంపీడీవోగా భాస్కర్ బాధ్యతలు

విశాలాంధ్ర-నార్పల : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం నార్పల ఎంపీడీవోగా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. గంగావతి మెడికల్ లీవ్ పై వెళ్లడంతో శింగనమల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్‌ను నార్పల ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన అన్ని పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మండలంలో ఎంత మంది ఉపాధి కూలీలు ఉన్నారు ఎక్కడెక్కడ ఉపాధి పనులు జరుగుతున్నాయి అడిగి తెలుసుకున్నారు ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ అందరి సహకా రంతో మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

రైతన్నను తక్షణమే ఆదుకోవాలి

విశాలాంధ్ర- రాయదుర్గం : అకాల వర్షలతో నష్టపోయిన ప్రతి రైతలను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని రాయదుర్గం నియోజకవర్గం రైతు రక్షణ వేదిక బి ఎస్ వై పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఈదురుగాలులు వడగళ్ల వర్షం రావడంతో చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్న ప్రతి రైతన్నను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు . లక్షల్లో పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చిన సమయంలో అకాల వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతన్నలు తీవ్ర నిరాశలో మునిగిపోయారన్నారు. సమాచారాన్ని తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తక్షణమే వెళ్లి పంట నష్టపరిహార రైతులకు భరోసా కల్పించినందుకు బీసీవై పార్టీ తరపున తాము కృతజ్ఞతలు తెలిపారు.

హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని మార్కెట్ యార్డు వద్ద వెలసిన పొలిమేర పెద్దమ్మ తల్లి దేవస్థానం హుండీ లెక్కింపు ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి జెసి. ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎస్వీ రవీంద్రా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దసరా పండుగ నుంచి ఉగాది వరకు హుండీలో భక్తులు వేసిన కానుకలు లెక్కింపు చేయగా 2లక్షల 78వేల 956/- రూపాయల నగదు వచ్చింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో డిపాజిట్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎల్లయ్య స్వామి, మురుగన్ బాలు, దబ్బర బాబు, ఇగుడూరు మాసూల్ ప్రసాద్, నాగభూషణం పాల్గొన్నారు.

నిత్యావసరాలు, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

విశాలాంధ్ర- రాయదుర్గం : నిత్యావసర సరుకులను గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని.. దేశవ్యాప్తంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి.. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ నాయకులు శుక్రవారం రాయదుర్గం వినాయక సర్కిల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. మూడవసారి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కూడా గతంలో మాదిరిగానే ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నోచుకుంటుందని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం. రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు ఇవ్వాలన్నారు విశాఖ ఉక్కు కర్మాగారనికి ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నా.. ఉద్యోగాలు భర్తీ చేయడంలో ప్రభుత్వం ఏమాత్రం కూడా ముందుకు రావడం లేదన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలన్నారు. ప్రపంచ బ్యాంకులకు ఎగనామం పెట్టిన వారి రుణాలు లక్షల్లో మొండి బకాయిల కింద మాఫీ చేస్తున్నారని.. పేద రైతు అప్పు తీర్చకపోతే ఇంటికి నోటీసులు పంపడం ఇదెక్కడి పాలన అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా సామాన్య మధ్యతరగతి పేదవాడు జీవించే విధంగా నిబంధనలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు కూడా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తిప్పేస్వామి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న ఏఐవైఎఫ్ నాయకులు నాగయ్య గంగాధర్ సిపిఐ నాయకులు రుద్ర సర్మస్ దినకర్ పాల్గొన్నారు.

రెండు చోరీ కేసుల ఛేదింపు.. ముగ్గురు నిందితుల అరెస్టు

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని నార్పలో జరిగిన దొంగతనాల్లో పోలీసు బృందం రెండు కేసులు ఛేదించారు. నార్పల క్రాస్ లో రాజు హోటల్, చాకలి వీధిలో జరిగిన దొంగతనం కేసులను సి ఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ బృందం కేసులను చేదించి. శుక్రవారం విలేకులతో సిఐ కౌలుట్లయ్య వివరాలు వెల్లడించారు. జూదం అలవాట్లు పడి దొంగతనాలు చేసినట్లు తెలిసింది. రాబడిన సమాచారం మేరకు మట్ల గొంది శ్రీకాంత్, మట్ల గుంది ప్రవీణ్ , అబ్బ దాసరి ధనరాజు, అనే ముగ్గురు వ్యక్తులు ఆ రెండు చోట్ల దొంగతనం చేసినటువంటి వస్తువులను అనంతపూర్ పోయి అమ్ముకొని సొమ్ము చేసుకోవాలని ఉద్దేశంతో ముగ్గురు టూ వీలర్ లో అనంతపురం వెళుతుండగా ఎస్సై సాగర్ సమాచారం మేరకు వారి మీద నిఘ ఉంచి వారి సిబ్బందితో ముగ్గురిని చుట్టూ ముట్టి వారిని పట్టుకుని సిబ్బందితో వారి దగ్గర ఉన్నటువంటి ఈ రెండు కేసులో ఐదు జతల బంగారు కమ్మలు, రెండు బంగారు తాళిబొట్లు, రెండు లక్ష్మీకాస్ బిల్లా ఒక బంగారు తాళిబొట్టు, మూడు జతల వెండి గొలుసులు మరియు రెండు జతల కమ్మలుతో పాటు ఒక టూ వీలర్ వాహనం స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలంగా తాగుకు అలవాటు పడి డబ్బులు ఈజీగా సంపాదించాలన్న ఉద్దేశంతో నార్పల మండలంలో నివాసం ఉంటున్న తాళం వేసిన ఇండ్లను, ఎంచుకొని వారు లేని సమయంలో పగలంతా కాపలా కాసి రాత్రిపూట దొంగతనం చేసేవారని, ఆ ముగ్గురి మీద నిఘా పెట్టి అరెస్టు చేశామన్నారు. ఇందులో నార్పల పోలీసుల సిబ్బంది రాఘవేంద్ర, అనిల్, భార్గవ్ జగదీష్ నాయక్ చలపతి, ఫారుక్, హరిలు ఎస్ఐ సాగర్‌కి సహకరించారు

వక్ఫ్ బోర్డు అమెండ్‌మెంట్ బిల్లు అమోదం సరైనది కాదు

విశాలాంధ్ర, అనంతపురం : వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లు అమోదం సరైనది కాదని డీఆర్ఓ మాలోలకు వినతిపత్రాన్ని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సి.జాఫర్ అందజేశారు. వక్ఫ్‌బోర్డు అమెండ్మెంట్ బిల్లు అమోదం సరైనది కాదని శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టరేట్లోని డిఆర్ఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ... మేము భారత పౌరులుగా, ఇస్లాం ఇస్లామిక్ చట్టంపై మా మత విశ్వాసాన్ని ఆచరించే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. భారతదేశంలోని బాధ్యతాయుతమైన ముస్లిం పౌరులుగా ప్రతిపాదిత ఎక్స్ సవరణ యాక్ట్ గురించి, పార్లమెంటరీ చర్చలతో పాటు ఆన్లైన్లో అందుబాటులో ఉన్న అధికారిక వెర్షన్ నుండి కొత్త నిబంధనలను మేము జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోవడం జరిగిందన్నారు. కొత్త నిబంధనలు ఇస్లామిక్ వక్ఫ్ వ్యవస్థ విలువలు స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఈ యాక్ట్ ఏ రూపంలోనూ ఆమోదయోగ్యం కాదని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మేయర్ వసీం, ఖాజా హుస్సేన్, అలిపిర, బంగారు భాష, కాగజ్గర్ రిజ్వాన్, నదీమ్ అహ్మద్, సైఫుల్లా బైగ్, కాజా, ఐ ఎమ్ ఎమ్ భాష, టిప్పు సుల్తాన్ జాకీర్, ముక్తియార్, వేమల నదీమ్ తదితరులు పాల్గొన్నారు,

బిల్లును రద్దు చేయాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యు. జాకీర్ హుస్సేన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ముల్లాంపుల్ సర్కిల్, సిద్ది భాష దర్గా వద్ద వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తాడిపత్రి ప్రాంత ముస్లిం సమాజ పెద్దలు ఐదోవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. దీక్షలకు సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు యు. జాకీర్ హుస్సేన్ మద్దతు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ముస్లింలను అణచివేయడానికి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంటులో ఆమోదించి రాష్ట్రపతి సంతకంతో ముస్లింల అణచివేతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమైక్య సంఘం పట్టణ కార్యదర్శి సాలవేముల నూరి సిపిఐ నాయకులు రామాంజనేయులు, స్వర్ణకారుల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలి

మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర అనంతపురం : మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే గారి 199వ జయంతి వేడుకల సందర్భంగా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మడకశిర ఎమ్మెల్యే టిటిడి సభ్యులు ఎంఎస్.రాజు, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ... నేడు పూలే జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతోందన్నారు. మహారాష్ట్రలో జన్మించినా దేశానికే ఒక ఆదర్శంగా నిలిచినటువంటి వ్యక్తి జ్యోతిబా పూలే నన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలు, బలహీన, వెనుకబడిన వర్గాలు, నిమ్న జాతుల ఉద్ధరణ కోసం పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు.

ఆశయాలను కొనసాగించాలి.

విశాలాంధ్ర కనేకల్ : సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కనేకల్లు క్రాసింగ్‌లోని విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని దారపోసిన స్ఫూర్తిదాత మహాత్మా జ్యోతిబాపులే సేవలను భావితరాలు గుర్తించుకోవాలన్నారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి అమలు కోసం పయనిస్తూ... పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం పి4 విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కనీసం 20శాతం (30లక్షల) కుటుంబాలను పేదరికం నుండి గట్టెక్కించాలనే లక్ష్యంఅన్నారు.

కుల వివక్షత పై పోరాడిన వ్యక్తి

విశాలాంధ్ర, అనంతపురం : మహాత్మా జ్యోతి బా పూలే కుల వివక్షతపై పోరాడిన సంఘ సంస్కర్త అని ఏపీ చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు సి లింగమయ్య కొనియాడారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసామాన్యుడిగా జన్మించినా ఆనాటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని ప్రభావితం చేసిన వ్యక్తి జ్యోతిబా పూలే అన్నారు. వెనుకబడిన కులాలను ముందుకు తీసుకొచ్చే విధంగా ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. చేతివృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.వి. హరికృష్ణ, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి.నాగప్ప, జిల్లా నాయకులు సి. రాజు, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు సి.రాము పాల్గొన్నారు.

ఉరవకొండలో

జేఎన్‌టీయూఏలో...

పామిడిలో..

గుత్తి పట్టణంలో..

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

నివాళులర్పిస్తున్న ఎంపీ అంబికా నారాయణ

బాల కార్మికులు లేని జిల్లాగా మార్చాలి

విశాలాంధ్ర, అనంతపురం : జిల్లాను బాల కార్మికులు లేని ఆదర్శవంతమైన జిల్లాగా మార్చాలని కలెక్టర్ వినోద్‌కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ్ శర్మతో కలిసి అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేయుట, భవన, ఇతర నిర్మాణ కార్యకర్తల సంక్షేమ సెస్ చట్టం,1996 ప్రకారం సెస్ వసూలు చేయడం, బాల కార్మికుల నిషేధం మరియు వారి సంక్షేమం, పునరావాసానికి సంబంధించి అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా జిల్లాలో ఉన్న అర్హత కలిగిన అసంఘటిత రంగ కార్మికులను ఈ-శ్రమ్ పోర్టల్ నందు లబ్ధిదారులుగా నమోదు చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. తద్వారా రానున్న రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రయోజనాలను వారికి అందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా డ్వామా, డిఆర్‌డిఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాలోని ఎంపీడీవోలు అందరూ అసంఘటిత రంగ కార్మికులను 100% నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు.

జ్యోతిరావు పూలే యువతకు ఆదర్శనీయం ..

బుక్కపట్నం మండల కేంద్రంలో..

విశాలాంధ్ర పుట్టపర్తి : బడుగుల ఆశాజ్యోతి యువతకు ఆదర్శనీయమని,గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని కలెక్టర్ టిఎస్ చేతన్ కొనియాడారు. శుక్రవారం కలెక్టరేట్లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్న కలెక్టర్ పట్టణంలోని అబ్దుల్ కలాం మైనార్టీ కమ్యూనిటీ భవనంలో వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానంగా ఉండాలని పూలే కోరుకున్నా దన్నారు. దాదాపు 200 ఏళ్ల క్రితమే బాల్యవివాహాలు, సతీ సహగమనం వ్యతిరేకించడమే గాక ఆనాటి సామాజిక కుల వ్యవస్థ అసమాన తలపై ప్రజల్లో చైతన్యం తెచ్చారన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి నిర్మల జ్యోతి, బీసీ నాయకులు బోయ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, బీసీ ఐక్యవేదిక నాయకులు సామకోటి ఆదినారాయణ, కొట్టాల శ్రీరాములు, పల్లపు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

12.45 కోట్ల మెగా చెక్కు అందజేత : 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీసీ కార్పొరేషన్ ఈ డబ్ల్యూ కార్పొరేషన్ కాపు కార్పొరేషన్ ద్వారా 12.45 కోట్ల మెగా చెక్కును కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ రుణాల ద్వారా 489 మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, తెలిపారు.

గుడి బండ మండల కేంద్రంలో..

ఘనంగా పూలే జయంతి

విశాలాంధ్ర-అగళి : స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో వార్డెన్ సికిందర్ భాష ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీడీఓ యాదవేంద్ర, ఆధ్వర్యంలో రెవిన్యూ కార్యాలయం లో రెవిన్యూ అధికారులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వార్డెన్ సికిందర్ భాష మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతికి అనుక్షణం పరితపించిన తాపసి, సమస్య హక్కుల కోసం అవిరాళంగా కృషిచేసిన సత్య సాధకుడు, కుల వ్యవస్థ నిర్మూలనకు శ్రీకారం చుట్టిన బహుజ నోధారణ పితామహుడు, భారతదేశపు ప్రథమ సామాజికవేత్త, భరతమాత ముద్దుబిడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. వీఆర్వోలు దొడ్డేగౌడ్, నరసింహమూర్తి, జూనియర్ సహాయకులు అమృత పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని స్థానిక కే.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో " మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి"ని రాజనీతి శాస్త్ర ఉపన్యాసకులు డా. బి. గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే సత్యశోధక్ సమాజ్ ద్వారా అణగారిన వర్గాల అభ్యున్నతికోసం, ప్రజల సమాన హక్కులకోసం ఉద్యమించిన సంఘ సంస్కర్త , సామాజికవేత్త అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డాఎస్. చిట్టెమ్మ, అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. టీడీపీ పట్టణంలోని కాలేజీ సర్కిల్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా టిడిపి సీనియర్ జూనియర్ నాయకులు నివాళులర్పించారు.

బిజెపి ఆధ్వర్యంలో.. మహానేత మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి బిజెపి నాయకులు, ఎన్డీఏ కార్యాలయ, నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రేమగా నిలవాలని తెలిపారు. పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్ తో పాటు శ్యామ్ రావు, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో కాలేజీ సర్కిల్లో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య సహాయ కార్యదర్శి వెంకటరమణ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు రవి తదితరులు పాల్గొన్నారు.

బిఎస్పి పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కాలేజీ సర్కిల్లో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పులే భార్య సావిత్రిబాయి పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆధునిక భారతదేశన్ని రూపొందించడంలో గణనీయంగా పులే సేవలు ఉపయోగపడ్డాయని తెలిపారు.

పెనుగొండ మండల కేంద్రంలో..

హిందూపూర్‌లో ..

నీతి నిజాయితీకి నిలువుటద్దం ఆర్‌పిఎఫ్ సీఐ కుమార్

విశాలాంధ్ర, ధర్మవరం : ధర్మవరం రైల్వే ఆర్పిఎఫ్ సిఐగా పనిచేసిన బోయ కుమార్ నీతి నిజాయితీకి నిలువుటద్దమని, అటువంటి వ్యక్తి తమకు అత్యంత సన్నితుహితులని, ఆయన బదిలీపై వెళ్లడం బాధాకర మని రైల్వే స్టేషన్ మాస్టర్ చల్ల నరసింహనాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ పి ఎఫ్ సి ఐ బోయ కుమార్, కానిస్టేబుళ్లు రామ్‌కుమార్, మహేష్ బదిలీపై వెళ్లడంతో వారికి ఎ రైల్వే ఆర్పీఫ్ స్టేషన్ సిబ్బంది, క్యాటరింగ్ నిర్వాహకులు బొట్టు కిష్ట, జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి లింగప్ప, వీరన్నలు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులు గా ఎస్ఎంఆర్ చల్లా నరసింహ నాయుడు, సిఎండబ్ల్యూ ఎస్ఎస్సి మార్కండేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైల్వేలో వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది వారిని ఘనంగా వీడ్కోలు పలికారు. నరసింహ నాయుడు మాట్లాడుతూ సిఐ బోయకుమార్ విధుల పట్ల బాధ్యతగా పనిచేస్తూ స్టేషన్లో అందరి మన్ననలు పొందారని పేర్కొనారుప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు మూడు సంవత్సరాలకు ఒకసారి తప్పకుండా కానిస్టేబుల్ రామ్‌కుమార్ అనంత పురానికి మహేష్ సికింద్రాబాదుకు బదిలీపై వెళ్లడం జరుగుతోం దన్నారు. వీరు రైల్వేస్టేషన్లో తమ విధులను నిక్కచ్చిగా వ్యవహరిస్తూ పలువురి మన్ననలు పొందారన్నారు.

దొంగ పట్టాదారులను తొలగించాలి..

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషియన్స్ కార్మికుల ఇళ్ల పట్టాల విషయంలో న్యాయం చేయాలని స్థానిక కాలేజీ సర్కిల్ నుండి కళాజ్యోతి ఎన్టీఆర్ సర్కిల్ గాంధీనగర్ సర్కిల్ మీదుగా మున్సిపాలిటీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి ముసుగు మధు, చేతి వృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి జింకా చలపతి ,సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవి కుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్. ఎలక్ట్రానిక్స్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజులు లక్ష్మీనారాయణ తాజ్ ఆంజనేయులు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాటమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సర్వేనెంబర్ 650-2 లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రానిక్ కార్మికులకు రెండు ఎకరాలు భూమి ప్రభుత్వం కేటాయించింది. కానీ భూమి విలువ పెరగడంతో కొంతమంది అక్రమదారులు ఆక్రమించదానికి దొంగ పట్టాలు సృష్టించి కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. సాక్షాత్తు వీటి పైన తాసిల్దార్ గారు అవన్నీ కూడా ఫేక్ పట్టాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు ఫేక్ పట్టాలతో భూ ఆక్రమణ చేసి నిర్మిస్తున్న వాటిని తొలగించి, కార్మికులకు న్యాయం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ మహిళా నాయకులు లలితమ్మ,లింగమ్మ, ఈరమ్మ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రానిక్ నాయకులు భాష,అన్వర్, ఆంజనేయులు, ప్రకాష్, చిన్న, సిపిఐ నాయకులు శ్రీధర్,శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

విశాలాంధ్ర, గోరంట్ల : పెంచిన గ్యాస్ , పెట్రోల్ , డీజిల్ ధరలు తగ్గించాలని ఈ నెల 13 న ఆదివారం గోరంట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్య క్రమం నిర్వహించనున్నారు. మండల ప్రజానీకం జయప్రదం చేయాలని సంఘం నాయకులు కోరారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంతో పాటు గోరంట్ల మండల ప్రజానికం పై గ్యాస్ ధరలు పెంచి పేద , మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతున్నది. ఇప్పటికే పెరిగిన నిత్యావసర ధరలతో ప్రజలు సతమతం అవుతున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆర్థిక భారాలపై ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరం అన్నారు,ప్రజలపై ప్రభుత్వాలు మోపుతున్న ఆర్థిక భారాలు , ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13వ ఆదివారం గోరంట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కోరారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, సంఘీభావంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు, స్థానిక ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులుఆంజనేయులు , హబీబ్, పాల్గొన్నారు.

రెండో తరగతి విద్యార్థులను చెప్పుతో కొట్టిన టీచర్

పాఠశాల వద్ద తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు ధర్నా

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలోని జీనియస్ ప్రైవేట్ పాఠశాల లో రెండవ తరగతి చదువుతున్న శనెద్వైజ్ జశ్విన్ భరతులు హెూంవర్క్ చేయలేదని ఆ పాఠశాలలో పనిచేస్తున్న అనిత చెప్పుతో కొట్టిన వైనం చోటుచేసుకుంది. ఆ నోట ఈ నోట వినపడటంతో తల్లిదండ్రులు వివిధ విద్యార్థి సంఘాలు పాఠశాల వద్ద ధర్నాకు దిగారు. టీచర్ పై మండిపడ్డారు. ఇప్పటికే ఈ పాఠశాలపై నాలుగు ఫిర్యాదులు ఎంఈఓ లకు అందాయి ఎంఈఓ లు ఎంత హెచ్చరించిన పాఠశాల యాజమాన్యం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా కొనసాగుతోందని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. కొత్తగా వచ్చిన ఈ టీచరు పిల్లలకు చదువు ఎలా నేర్పాలో తెలియక పోవడం, ఆ టీచర్ ని పాఠశాల యాజమాన్యం ఎలా టీచర్గా చేర్చుకున్నారో అర్థం కాలేదని తల్లిదండ్రులు బాధను వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు దేవునితో సమానం కదా.. ఇటువంటి శిక్షలు కూడా ఉంటాయా అని.. ఆ టీచర్ ఇంట్లో సమస్యలను గుర్తుపెట్టుకొని పిల్లలపై దండన చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. తల్లిదండ్రులు ఆమె నుంచి సరియైన సమాధానం రాకపోవడంతో టీచరును చితకబాదారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ప్రేమ్ కిషోర్‌తో వాగ్వివాదానికి దిగారు. సమస్య అధికం కావడంతో పోలీసులు జోక్యం చేసుకొని వారిని నచ్చ చెప్పారు. తదుపరి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పాఠశాల యాజమాన్యం టీచర్ అనిత పై ఫిర్యాదు చేయడంతో సీఐ నాగేంద్రప్రసాద్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

పాత్రికేయులపై తప్పుడు కేసులు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర పెనుకొండ : పాత్రికేయులు వార్తలు రాసినందున అవి తప్పుడు వార్తలని తెలియజేస్తూ వార్తలు రాసిన వారిపై కేసులు బనాయించడం మంచి పద్ధతి కాదని తెలియజేస్తూ పత్రిక స్వేచ్ఛను కాపాడాలని తెలియజేస్తూ శు క్రవారం పెనుకొండ ఆర్ డి ఓ కార్యాలయం నందు పాత్రికేయులు వినతి పత్రాన్ని సమర్పించారు, పల్నాడు జిల్లాలో ఓ పత్రిక లో వెలబడిన వార్త ఆధారంగా ఎడిటర్ మీద కే సు బనాయించారని వివరాలు తెలియజేస్తూ విలేకరులు వినతిపత్రాన్ని సమర్పించారు.

అక్రమ కేసులు పత్రికా స్వేచ్ఛను హరించలేవు,....

విశాలాంధ్ర :చిలమత్తూరు : ప్రభుత్వం కక్షతో పెట్టిన కేసు అక్రమమని చిలమత్తూర్ మండల పాత్రికేయులు మండిపడ్డారు. నిజాలను నిష్పాక్షపాతంగా ప్రచురించే పత్రికలను అనచివేయాలని చూడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డితో పాటు మరో ఆరుగురు పాత్రికేయులపై నమోదైన అక్రమ కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు పత్రికా స్వేచ్ఛను హరించలేవన్నారు. ఉన్నవి ఉన్నట్టు రాస్తే ఇలా కేసులు బనాయించి ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లేలా చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పలువురు పాల్గొన్నారు.

దహన సంస్కారానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని శ్రీదేవి థియేటర్ వెనుక భాగానగల గుడిబండ వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానికులు గమనించి ఆ కుటుంబం పేద కుటుంబం కావడంతో తారక్ చేయుత ట్రస్ట్ వారికి సమాచారాన్ని అందించారు. ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు టిడిపి నాయకుడు, పట్టణ ప్రముఖులు, ఉదార దాత సందా రాఘవ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి రూ.8 వేల సహాయాన్ని దహన సంస్కారాలకు అందజేశారు. మృతునికి భార్య లక్ష్మీదేవి, కుమార్తె కూడా కలదు. మృతుడు పాలిష్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడని, అనుకోకుండా అనారోగ్యంతో మృతి చెందడం ఆ కుటుంబాన్ని కలచివేసింది. కుటుంబ సభ్యులు సందా రాఘవకు, తారక్ చేయుత ట్రస్ట్‌కు కృతజ్ఞతలను తెలియజేశారు. తారక్ చేయుత ట్రస్ట్ తుకారాం ,ముత్యాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణ సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర, ధర్మవరం : పట్టణంలోని ఎల్సికేపురంలో గల భవిత సెంటర్‌లో ప్రభుత్వం వారు అలిమికో కంపెనీ ద్వారా ఐదు గురు దివ్యాంగ పిల్లలకు ఉపకరణ సామాగ్రిని ఎంఈఓ లు రాజేశ్వరి దేవి గోపాల్ నాయక్ చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఎంఈఓలు మాట్లాడుతూ వినికిడి లోపం గల పిల్లలకు వినికిడి యంత్రాలను, నడవలేని పిల్లలకు రోల్ లెటర్స్ ను, కూర్చోలేని పిల్లలకు సిపి కుర్చీలను పంపిణీ చేశామని చెప్పారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగప్ప ,భవిత స్కూల్ టీచర్లు సరస్వతి, మల్లికార్జున సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి వేతనాలు చెల్లించాలి

– వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

విశాలాంధ్ర , గోరంట్ల : మండలంలోని వడిగే పల్లి గ్రామంలో ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా కూలీలు 6 వారాలు బకాయి వేతనాలు, పే స్లిప్పులు, మస్టర్లు అందు బాటులో లేవని , శ్రమ శక్తి సంఘాలు ఏర్పాటు చేసి మేట్లను ఇంత వరకు ఏర్పాటు చేయలేదని సంఘం నాయకులకు తెలిపారు. పెద్దన్న మాట్లాడుతూ ఉపాధి కూలీలు పస్తులు ఉండి పనులు చేస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరు స్తున్న కూలీల వేతనాలు చెల్లింపులు పనిముట్లు ఇవ్వకుండా వివక్ష చూపిస్తోందని విమర్శించారు. ఆకలితో అలమటిస్తున్న కూలీల పట్ల ప్రభుత్వానికి కనికరం లేకపోవడం బాధాకరమని ఆవేదన చెందారు. కూలీల వేతనాలు, పనిముట్లు , మస్టర్లు కూలీల ప్రాథమిక హక్కు హక్కుల రక్షణ కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సబ్సిడీ ద్వారా ట్రిల్లర్ పంపిణీ

విశాలాంధ్ర గుడిబండ : మండలంలోని సీసీ గిరి గ్రామంలో రైతులకు సబ్సిడీ ధరలతో ట్రెలర్ స్ప్రింక్లర్లు రైతు సేవా కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ అధికారి మహేష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ధరలతో రైతులకు వ్యవసాయానికి సంబంధించిన పరికారాలను అందజేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ తెదేపా నాయకులు సిద్ధప్ప బుడెన్ సాబ్ ఈశ్వరప్ప గోవిందరాజులు ప్రకాష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జీనియస్ పాఠశాలపై చర్యలు తప్పవు

విశాలాంధ్ర ధర్మవరం : పట్టణంలోని జీనియస్ బెస్ట్ ఫౌండేషన్ పాఠశాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు తప్పకుండా చర్యలు చేపడతామని శుక్రవారం ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న చిన్నారిపై అనిత అనే టీచర్ చెప్పుతో కొట్టడంపై మాకు ఫిర్యాదు అందిందని, తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు కూడా పాఠశాల వద్ద ధర్నా చేశాయని పాఠశాలకు వెళ్లి జరిగిన విషయాన్ని తెలుసుకొని నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపామని చెప్పారు. పంపడం జరిగిందని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల నుంచి తగిన ఉత్తర్వులు వచ్చిన వెంటనే ఆ పాఠశా లపై కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యాజమాన్యంతో కూడా నేరుగా విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ విచారణలో పోలీసులు కూడా రావడం జరిగిం దన్నారు. ఇటువంటి సంఘటనలు ముందు ఏ పాఠశాలలో కూడా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులను కొట్టడం, తిట్టడం, లైంగిక వేధింపులకు గురిచేయడం విద్యా హక్కు చట్టం కింద చర్యలుగా తీసుకుంటామని తెలిపారు, అంతేకాకుండా క్రిమినల్ కేసులు కూడా పెడతామని స్పష్టం చేశారు.

సారా తయారీదారులు అరెస్ట్..

విశాలాంధ్ర, ధర్మవరం: నవోదయ 2.0 కార్యక్రమంలో భాగంగా అనంతపురం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య ఆదేశాల మేరకు, పుట్టపర్తి డిపి ఈవో గోవింద నాయక్ సూచనల మేరకు, పుట్టపర్తి ఏ ఈ ఎస్ నరసింహులు ఆధ్వర్యంలో ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ చంద్రమణి తోపాటు ఎక్సైజ్ సిబ్బంది మండల పరిధిలోని ఓబుల నాయన పల్లి తండా గ్రామంలో నాటుసారా కాస్తున్నట్లు సమాచారం అందడంతో హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్లి నాటు సారా తయారు చేస్తున్న చాంప్ల నాయక్ రవి నాయకులను అరెస్టు చేసి 8 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని 30 లీటర్ల చక్కెర తెల్లని బెల్లపు ఊటను ధ్వంసం చేశామని సిఐ చంద్రమణి తెలిపారు. నిందితులను రిమాండుకు పంపామని తెలిపారు. పుట్టపర్తి ఈఎస్టిఎఫ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, అనంతపురం ఈ ఎన్ ఎఫ్‌టి ఇన్స్పెక్టర్ సునంద, ఎస్సైలు చాంద్ బాషా, నాగరాజు, రూరల్ ఏఎస్ఐ నాగరాజు, ఎక్సైజ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-బత్తలపల్లి : క్రీడలు స్నేహపూర్వకంగా ఆడితే ఎంతో ఆరోగ్యనిస్తాయని బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ సూచించారు. బత్తలపల్లి ఆర్డిటి క్రీడా మైదానంలో శుక్రవారం బత్తలపల్లి పాత్రికేయులు పోలీసులు జట్టు మధ్య క్రికెట్ టోర్నమెంటు జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన పాత్రికేయులు జట్టు 1 వికెట్లు నష్టానికి 78 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు 8 వికెట్లు నష్టానికి 79 పరుగులు చేసి విజయం సాధించింది. పాత్రికేయుల జట్టు సభ్యుడు కృపాకర్ 3 క్యాచ్లలు తీసుకొని ఒక వికెట్ తీశారు. వెంకట దర్శన్ 3 వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా పోలీస్ కెప్టెన్ సుదర్శన్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా వెంకట దర్శన్ ఎంపిక కాగా వారికి ఎస్ఐ బహుమతులు అందించారు.

ఐదుగురు జూదరులు అరెస్టు..

విశాలాంధ్ర గుడిబండ : మండలంలోని దాసరపల్లి గ్రామ పరిసర ప్రాంతాలలో పేకాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై రాజకుళ్లాయప్పకు సమాచారం తెలియడంతో పేకాట స్థావరాలపై మెరుపు దాడి నిర్వహించినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుండి నుంచి రూ.29,100 లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. దాడుల్లో ఏఎస్ఐ రమణ, వారి సిబ్బంది మహమ్మద్ రఫీ వెంకటేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వేడుకలు

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని తమిళులు నలభై ఏళ్లుగా హిందూ పురం ఇందిరా నగర్, పళని నగర్‌లో స్థిర పడ్డారు. శుక్రవారం వారు తమ ఇష్టదైవం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచిమహి ళలు, పురుషులు, చిన్నారులు సైతం ఉపవాసాలతో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి మాలను ధరించి, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శరీర భాగాలలో ఇనుప చువ్వలు గుచ్చుకొని అబ్బురుపరిచే విధంగా రథాలు లాగుతూ దైవభక్తిని చాటుకున్నారు. తమిళులు గరుడ పక్షి దర్శించి వెళ్లిన తర్వాత హరోం హర అంటూ రథాలను ముందుకు సాగిస్తారు. బెంగళూరు రోడ్డు నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు సుమారు 100కు పైగా రథాలను కొనసాగిస్తారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ డీఈ. రమేష్, టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర, గోరంట్ల : మండలంలోని కమ్మవారి పల్లి గ్రామం ఎస్సీ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా విగ్రహ దాత సమాజ సేవకులు ఎన్ఆర్ఐ శేషాద్రి రెడ్డి, వీరనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, హాజరయ్యారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఎన్ఆర్ఐ శేషాద్రి మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ నిర్మాత రూపకర్త విశ్వం గర్వించదగ్గ మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు విగ్రహ దాత ఎన్నారై శేషాద్రి రెడ్డిని ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్. సీనియర్ నాయకులు వానవోలు నారాయణ. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పెద్దింటి రమేష్, ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య. జిల్లా చైర్మన్. కేవిఎస్‌బాబు ఏజి తిప్పయ్య జిల్లా ఇన్చార్జ్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబుల్‌కుమార్ మాజీ కన్వీనర్ .బివి.లక్ష్మీపతి. మండల కార్యదర్శి కొంగల్ల రమణ. గంగంపల్లి నరసింహప్ప. ఎమ్మార్పీఎస్ నాయకులు కమ్మవారి పల్లి ఎస్సీ కాలనీవాసులు పాల్గొన్నారు

భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-బత్తలపల్లి : మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ధర్మవరం ఏడిఏ జి .కృష్ణయ్య ఆధ్వర్యంలో అనంతపురం భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి, మండల రైతులకు, రైతు సేవ కేంద్ర సిబ్బందికి భూసార పరీక్ష ఆవశ్యకత భూసార పరీక్ష కోసం శాంపిల్ సేకరణ ఎలా చేయాలి అనే విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏడిఏ జి. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా వారి భూమికి భూసార పరీక్ష చేసుకోవాలని ఫలితాల ఆధారంగా మన భూమిలో ఏ పోషకం ఎంత శాతం ఉంది అనే దానిని బట్టి ఎరువుల వాడకం చేపట్టాలని ఇలా చేసిన భూమి ఆరోగ్యం కాపాడటమే కాకుండా రైతులక అనవసరమైన ఎరువులు ఖర్చు తగ్గడం వలన రైతుకి పెట్టుబడి తగ్గుతుందని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

హుస్సేన్‌పురంలో పోలీసుల కార్డెన్ సర్చ్

విశాలాంధ్ర, చిలమత్తూరు : మండల పరిధిలోని వీరాపురం పంచాయతీ హుస్సేన్ పురం గ్రామంలో శుక్రవారం హిందూపూర్ రూరల్ సి.ఐ జనార్ధన్ చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్ లు సిబ్బందితో కలిసి కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు అనంతరం వారు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక దురాచారాలు, డైల్ 100, మహిళా భద్రత, రోడ్డు భద్రత, సైబర్ భద్రత, ఫోక్సో కేసులు, ఆస్తి నేరాలు జాగ్రత్తలు, బాల్య వివాహాలు, శారీరక నేరాలు దాని పరిణామాలు ఇతర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి గ్రామసభ నిర్వహించారు.

విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు అందజేత..

విశాలాంధ్ర, రామగిరి : మండలంలోని భవితా కేంద్రంలో విభిన్న ప్రతిభావంతులకు శుక్రవారం ఎంఈఓ శ్రీనివాసులు వీల్ చైర్, 2 సిపి చైర్స్, ఒక జత హియరింగ్ ఏయిడ్, 2 రోలెటర్స్, 4 ఎం ఆర్ కిట్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపకరణాలు పిల్లలకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ప్రభుత్వం నుంచి అందే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో హరిప్రసాద్, రాధా, రేణుక ఐ.ఇ.ఆర్.పిలు, చంద్రకళ ఫిజియో థెరపిస్టు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పి.సిగిరి ఉన్నత పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర గుడిబండ : మండలంలోని పిసిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పెనుగొండ డిప్యూటీ విద్య శాఖ అధికారి పద్మప్రియ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల మధ్య వివాదంపై కలెక్టర్‌కు అందిన ఫిర్యాదు మేరకు పాఠశాలలో విచారణ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంలో ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఉపాధ్యాయులు స్వయంగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు రాసిచ్చారు. ఈ క్రమంలో విద్యార్థులు డిప్యూటీ జిల్లా విద్యాధికారి దృష్టికి వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడంతో క్రీడా సాంస్కృతిక వంటి ఆట పోటీలను నేర్పించే ఉపాధ్యాయులను ఏర్పాటు చేయాలని కోరారు. వ్యాయామ ఉపాధ్యాయులను నియమించేందుకు కృషి చేస్తానని విద్యార్థులకు భరోసా కల్పించారు.

దివ్యాంగులకు సైకిల్, చెవిటి మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-అగళి : స్థానిక భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం సరఫరా చేసిన మూడు చక్రాల సైకిల్, చెవిటి మిషన్లను శుక్రవారం మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఎంఆర్‌ఎఫ్సి సిబ్బంది పంపిణీ చేశారు. మొత్తం 6 మందికి పంపిణీ చేసినట్లు భవిత టీచర్లు తిప్పే స్వామి చైతన్య తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సీ సిబ్బంది గౌడు, లావణ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు,

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 12, ఏప్రిల్ 2025

చిత్రావతి నదిలో..
ఇసుక అక్రమ రవాణా

- జేసీబీ ట్రాక్టర్లతో తోడేస్తున్న ఇసుక
- ఇసుక తరలింపుతో భారీగా గుంతలు
- ప్రమాదకరంగా చిత్రావతి నది
- కన్నెత్తి చూడని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర - గోరంట్ల : అధికారుల నిర్లక్ష్యం ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది, గోరంట్ల చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో కొంతకాలంగా వచ్చి చేరిన ఇసుక ప్రస్తుతం రెవిన్యూ ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడంతో ఇసుకాసురులకు అడ్డు అదుపు లేకుండా ఏకంగా జెసిబి వాహనాలతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు, గోరంట్ల మండలంలోని సింగిరెడ్డిపల్లి గంగాదేవి పల్లి గ్రామాల వద్ద గల చౌడేశ్వరి మాన్యంలో ఇష్టారాజ్యంగా రాత్రి పగలు తేడా లేకుండా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నారు. ఇసుకను జెసిబి ల ద్వారా తవ్వుతూ ట్రాక్టర్లతో తరలిస్తుండగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ఇసుక దిబ్బలు మాదిరిగా ఏర్పడి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆ ప్రాంత రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,పెద్ద పెద్ద గుంతలలో ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా పైనుండి ఇసుక దిబ్బలు పడితే మనుషులను కూడా బయటకు తీయడానికి అవకాశం లేకుండా పోయే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన చిత్రావతి నది పరివాహక ప్రాంతం పై దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలని రైతులు వాపోతున్నారు, ఇష్టరాజ్యంగా ఇసుకను తరలి స్తుండడంతో వ్యవసాయ పొలాలకు వేసుకున్న ఫిల్టర్ బోర్లు ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఎలా పంటను సాగు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం తీసుకురావడంతో ఇసుక అక్రమార్కులకు పండుగ మారిందని ఏకంగా జెసిబిలు తోడేస్తూ ఇసుకను తరలిస్తున్న పట్టించుకునే అధికారులు కరువయ్యారని వెంటనే ఇసుక అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయకపోతే చిత్రావతి నది పరివాహక ప్రాంత పరిస్థితి ప్రశ్నర్థకంగా మారుతుందని పర్యావరణ ప్రియులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాఠశాలను మార్చకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గుంతకల్ : మండలంలోని కసాపురం గ్రామంలో ఉన్నటువంటి టెంపుల్ ఎంపిఎస్ స్కూల్ ను వేరొక చోటికి మార్చడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతారని విద్యార్థుల తల్లిదండ్రులు, మాదిగ దండోరా ఆధ్వర్యంలో గుంతకల్ మండల ఎంఈఓకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కేవిఎల్ స్వామి దాస్ మాట్లాడుతూ, స్కూలును మార్చడం వలన విద్యార్థులకు విశాలమైన గదులు కలిగిన స్కూల్ మరియు విద్యార్థులకు ప్లే గ్రౌండ్ గాని వెంటిలేషన్ గాని టెంపుల్ దగ్గర ఉన్నటువంటి ఎంపీ ఎస్ స్కూల్ కు ఉన్నాయి. విద్యార్థులకు ఆటల స్థలము గదులలో ఇక్కడ బోధిస్తున్న టీచర్లు కూడా విద్యార్థులకు మంచి విద్యాభ్యాసము శిక్షణ, క్రమశిక్షణ నేర్పుచున్నారు ఈ ఎం పి ఎస్ స్కూల్ ను మరొక చోటికి మార్చడం వలన విద్యార్థులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. మరొక స్కూల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేవు దీనిపై అధికారులు చర్యలు చేపట్టి , ఎంపీఎస్ స్కూల్ ను వేరొక చోటుకు మార్చకుండా ఉండాలని విద్యార్థుల తల్లిదండ్రులు,ఎమ్మార్పీఎస్ దండోరా నాయకులు అధికారులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు లు పవన్ ఆంజనేయులు మాదిగ, ఉపాధ్యక్షులు జయరాం మాదిగ, కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - గుంతకల్ : దేశంలో ఉన్న కుల వ్యవక్ష అందరాన్ని తనం అసమానతలపై అనేక ఉద్యమాలు నిర్మించిన మహా గొప్ప నాయకుడు జ్యోతిరావు పూలే అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి శ్రీనివాసులు అన్నారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత పూర్వం 180సంవత్సరాల క్రితం దేశంలో ఉన్న కుల వివక్ష, అంటరానితనం, అసమానతలుపై అనేక ఉద్యమాలు నిర్మించిన మహా నాయకుడు దేశంలో అసమానతలు లేని సమాజాన్ని చూడాలని మంచి సంస్కరణల కోసం కృషిచేసిన సంఘసంస్కర్త మహానేత జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సాకే నాగరాజు, సురేంద్రబాబు, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు ,సిపిఎం నాయకులు మారుతి,పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్, సూరి, చొక్కా సునీల్, మల్లికార్జున, వెంకీ, ఆటో, కారు డ్రైవర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఆస్తి మాయం..

విశాలాంధ్ర - గార్లదిన్నె : మండల పరిధిలోని కణంపల్లి గ్రామం నందు శివారెడ్డి అనే వ్యక్తి అను ఎస్సీ కులానికి చెందిన చిరిసాటి చిన్ననల్లప్ప అనే వ్యక్తికి 20 సంవత్సరాల కిందట మద్యం తాపించి మద్యం మత్తులో తన పేరు మీద ఉన్న 250 సర్వే నంబరు గల 4ఎకరాల ప్రభుత్వ ఇనాం భూమిలో 1.25 సెంట్లు శివారెడ్డి అనే వ్యక్తి పేరు మీద పదివేల రూపాయలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఆ భూమి సాగులో చిన్న నల్లాప్ప కుటుంబ సభ్యులు సాగు చేసుకుంటున్నారు. ఆన్లైన్లో కూడా మిగులు భూమి అని చూపిస్తుంది. మా భూమిని మాకు ఇవ్వాలని మాకే సొంత హక్కు ఉందని దీనిపై కలెక్టర్‌కి, ఎమ్మెల్యేకి, ఎమ్మార్వోకి పలుసార్లు అర్జించుకున్నా కూడా మాకు న్యాయం చేయడం లేదని ఎటువంటి స్పందన లేదు పైగా గతంలో వైసీపీ ఎమ్మెల్యేకి అర్జీ ఇవ్వడానికి ప్రయత్నిస్తే పలుమార్లు సింగనమల పోలీస్ స్టేషన్ నందు అక్రమ కేసులు పెట్టి ఎమ్మెల్యేని కలవడానికి ముందే తెల్లవారుజామున అరెస్ట్ చేసిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం డబ్బు, హోదా, పలుకుబడి వున్నవాళ్ళకే సేవలను అందిస్తుందని ఆరోపించారు. పేదవాడికి ఏటువంటి ప్రభుత్వ సేవలు అందడం లేదని భాదితులు వాపోయారు. విషయంపై ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని నల్లప్ప తహసీల్దార్ కార్యాలయం నందు వాపోయారు.

నార్పల ముతవల్లిగా ఇక్బాల్ భాష

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రాలోని ముతవల్లి గా ఇక్బాల్ భాషను శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థన అనంతరం ముస్లిం మత పెద్దలు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముత వల్లిగా ఎన్నికైన ఇక్బాల్ భాషను పలువురు అభినందించారు. నూతన మూతవల్లిగా ఎంపికైన ఇక్బాల్ భాష మాట్లాడుతూ గతంలో కూడా తాను మూతవల్లి గా పనిచేశానని తనపై నమ్మకంతో మరోసారి ముత వల్లి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మసీదుల అభ్యున్నతికి మండల ముస్లిం సోదరుల అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

నూతన ఏపీవోను సన్మానించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - యాడికి : యాడికి నూతన ఏపీఓ బాధ్యతలు చేపట్టిన మద్దిలేటిని టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, టిడిపి నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ఉపాధి కూలీలందరికీ పని దినాలు కల్పించాలని కోరారు. పనిచేసే చోటు కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, నరసింహ చౌదరి, తెలుగు యువత నాయకుడు నీలకంఠ రెడ్డి, చాంద్ భాష, చందు, ఫిరోజ్, వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - రాయదుర్గం : ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి స్థానిక కే.టి.యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల జాతీయ సేవా పథక విభాగము, రాజ నీతి శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ రఘురామ మూర్తి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు కృషిచేసిన మహనీయుడని,అతని సామాజిక సేవ మనకే కాక, భవిష్యత్ తరాలకి కూడా మార్గదర్శకమని,అతనిని స్ఫూర్తిగా తీసుకొని జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు బాల నరసింహులు,బాబు, దేవదాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి నారాయణ జి.కోదండరాములు సి. దొడ్డ నాగప్ప మరియు ఉపాధ్యాయుల బృందం ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధుల నుండి రక్షణ

విశాలాంధ్ర - అనంతపురం : అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని మరువకొమ్మ కాలనీలో జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు సహాయ మలేరియా అధికారితో కలిసి ఫ్రైడే డ్రైడే డే కార్యక్రమాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. ఇంటి పరిసరాలలో మంచినీటిని నిలువ చేసే డ్రమ్ములు,నీటి తొట్టెలు, పూల కుండీలు మరియు డ్రైనేజీలలో లార్వా కొరకు వెతికారు. అక్కడక్కడ నీటి తొట్టెలు మరియు డ్రమ్ములలో లార్వాను కనుగొని వారానికి ఒకసారి తాగునీటి వనరులను శుభ్రపరచుకొని లార్వా లేకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు వారు అవగాహన కల్పించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా చేసి దోమ లార్వాల గురించి ప్రజలకు మంచి అవగాహన కల్పించి దోమల పెరుగుదలను అరికట్టి దోమల వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ వంటి జబ్బులకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కాలనీలో లార్వా పెరిగేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, ఇక్కడ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రజలకు మరింత అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా మలేరియా సిబ్బందికి సూచించారు. అనంతరం ఫైలేరియాతో ఇబ్బంది పడుతున్న ఆయేషా అనే మహిళకు మార్బిడిటీ మేనేజ్మెంట్ మరియు డిఫార్మిటీ ప్రివెన్షన్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, అర్బన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్, మద్దయ్య, మలేరియా సూపర్వైజర్ శ్రీధర్ మూర్తి, వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శి కల్పన ఆశా కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

మాతృ, శిశు మరణాలు నివారించాలి

విశాలాంధ్ర - అనంతపురం : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అధ్యక్షతన మార్చి మాసంలో జిల్లాలో జరిగిన 15 శిశు మరణాలు ,ఒక మాతృమరణముజరగగ ఈ మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముఖ్యంగ శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు. ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్‌ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు,ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. .రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు . శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశు వు ఐన నెలలు నిండక పుట్టిన, లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు. మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశు వు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశు వుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి దా యుగంధర్ ,దా శ్రీనివాసులు ,దా అరుణలత ,దా బాబ్ జాన్ ,యం పి హెచ్ ఈ ఓ లక్ష్మన్న ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన
జగన్మోహన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి: పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్మోహన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల కిషోర్ శుక్రవారం బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అధ్యక్షతన సమావేశం ఈ సందర్భంగా నిర్మల కిషోర్ మాట్లాడుతూ ఈమధ్య మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం ప పాపిరెడ్డిపల్లి పర్యటనలో భాగంగా రాష్ట్ర పోలీసుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీమతి రత్నకు వినతి పత్రం అందజేశారు. పోలీసు వారిని బట్ట లూడదీసి కొడతానని మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అన్నారు. పోలీసు వారిలో వేలాది మంది మహిళలు ఉన్నారని వారి మానప్రాణాలకు రాజ్యాంగబద్ధమైన రక్షణ అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎటువంటి తప్పు చేయకుండా విధి నిర్వహణలో ఉండి శాంతి భద్రతలను కాపాడే పోలీసు వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడారన్నారు. జగన్మోహన్ రెడ్డిని తక్షణమే పోలీసులకు క్షమాపణ చెప్పాలని, ఇలాంటి మాటలు పునావృత్వం కాకుండా మాజీ ముఖ్యమంత్రి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గీతా మాధురి , లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యక్షురాలు భాగ్యమ్మ, సౌభాగ్య, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల , రాష్ట్ర కళ్ళు గీత ఫౌండేషన్ హరికృష్ణ, గౌడ్ జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్ ,జిల్లా కోశాధికారి సురేంద్రబాబు ,పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ ,ప్రధాన కార్యదర్శి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పుట్టినరోజు

విశాలాంధ్ర - గోరంట్ల : శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజులు పురస్కరించుకుని అయ్యప్ప స్వామి భక్తులు, శ్రీ మణికంఠ సేవా సమితి అడ్మిన్ టీం ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి దేవాలయం ఎదుట ప్రత్యేక పూజ కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు, అభిషేకం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి సికే తిప్పన స్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించి అయ్యప్ప స్వామి జన్మదినం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆరోగ్య సేవలతో వ్యాధులు దూరం

విశాలాంధ్ర - చిలమత్తూరు : మండలంలోని తుమ్మలకుంట గ్రామంలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో శుక్రవారం నిరుపేదల ఆరోగ్యం కొరకై సొంత ఖర్చులతో నియోజకవర్గపు ప్రజలకు ఆరోగ్యములను మెరుగుపరుచుటకు నియమించిన ఎన్టీఆర్ ఆరోగ్య రథం ద్వారా వ్యాధులు దూరం అవుతున్నాయని ఆ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు తుమ్మలకుంట గ్రామంలోని నిరుపేదలకు వైద్య సేవలు నిర్వహించిన సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ నందిషప్ప, డీలర్ ఆదిమూర్తి, మైనార్టీ నాయకులు రహంతుల్లా, రఫిక్, గౌసు, ఆటో రామంజి. డీలర్ ముద్దన్న పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలు మూతపడకుండా చూడాలి

విశాలాంధ్ర - పుట్టపర్తి : ఉన్నత పాఠశాలలు ఉన్న గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు మూతపడకుండా చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ టిఏ జిల్లా శాఖ నాయకుల డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణారెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు రోజు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అయోమయానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ఇన్ని రోజులు 117జీవో రద్దు చేస్తామని చెప్పి ఇప్పుడు అంతకంటే కఠినమైన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకొంటోందన్నారు. 60మందికి పైన విద్యార్థులు ఉంటే అక్కడ ఆదర్శ పాఠశాల ఉంటుందని, తక్కువ ఉంటే ఆ మొత్తం విద్యార్థులు ఉన్నత పాఠశాలలో చేరాలని అధికారులు చెబుతున్నారన్నారు. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేసినప్పుడు అసంబద్ధమన్నారు. 1,2తరగతులను కూడా ఉన్నత పాఠశాలలో చేర్చాల్సిందే అనడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రతి పంచాయతీకి ఒక ఆదర్శ పాఠశాలను నెలకొల్పాలని 1 నుంచి 5 వరకు తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

వైభవంగా మల్లేశ్వరుడి కల్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - ఉరవకొండ : స్థానిక మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో శుక్రవారం భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది అభిజిత్ లగ్నము నందు జరిగిన ఈ కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని తిలకించడానికి ఉరవకొండ పట్టణం తో పాటు వివిధ గ్రామాలనుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి వివాహాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారని బసవేశ్వర వాహనోత్సవం పై ఊరేగించారు. నేడు శనివారం సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరుగునున్నది.

బీజేపీ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణం సమీపంలో త్రిపురా రిసార్ట్ నందు శుక్రవారం భారతీయ జనతా పార్టీ పెనుకొండ అసెంబ్లీ సభ్యుల సమావేశం కు ముఖ్య అతిథి రాష్ట్ర యువమోర్చా అధ్యక్షుడు వంశీకృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తలుపుల గంగాధర్, రాష్ట్ర నాయకులు హరి వారు మాట్లాడుతూ 2014 నుండి 2024 వరకు భారతదేశంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన పథకాలు అభివృద్ధి పలు అంశాలు క్రీయ శిలా సభ్యత్వ నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. పథకాలు ఇందులో పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎనుముల రామకృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి అసెంబ్లీ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి అమర దేవేంద్ర, నీరు గంటి వేణుగోపాల్, ఐదు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలే లక్ష్యం

విశాలాంధ్ర - పెనుకొండ : తనకు సామాజిక సేవా కార్య క్రమాలే లక్ష్మని పేద ప్రజలకు సేవలు అందించడమే నా లక్ష్యం అని,ఎటువంటి రాజకీయ ఆ కాంక్ష నాకు లేదని షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శిల్ప కాళేశ్వర్, ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ఓ రాజకీయ పార్టీలో చేరుతున్నట్లు కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, అయితే అలాంటి ఆలోచన తనకు లేదన్నారు. షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని, విద్య, వైద్యం ఇతర ప్రజాహిత సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడమే ట్రస్ట్ లక్ష్యమన్నారు. అనవసరంగా లేనిపోని పుకార్లు పుట్టించి ప్రజలను, అలాగే ఇతర రాజకీయ పార్టీల నాయకులను, ఆవేదనకు గురి చేయరాదన్నారు. సేవా కార్యక్రమాలతో సంతృ ప్తి పొందుతున్నానన్నారు. భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు వికలాంగులకు,వితంతువులకు, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు, మా ఈ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ద్వారా చేసే సేవే తన లక్ష్యమని, రాజకీయాల గురించి తన పేరును దయచేసి ఎక్కడ కూడా ప్రస్తావించవద్దని, షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్పర్సన్ శిల్ప కాళేశ్వర్ తెలిపారు.

ఘనంగా పూలే జయంతి

విశాలాంధ్ర - ఉరవకొండ : మహాత్మ జ్యోతిరావు పూలే 119వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఉరవకొండలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి వజ్రకరూరు ఎంఈఓ ఎర్రిస్వామి, కార్యదర్శి గౌస్ సాహెబ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జేఏసీ నాయకులు జగదీష్, మీనుగ గోపాల్, కన్వీనర్ మధు ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ కులవివక్షత నిర్మూలన కోసం పాటుపడి మహిళలు అభివృద్ధి కోసం తన భార్య సావిత్రిబాయి పూలే ని ఉపాధ్యాయురాలుగా చేసి ఎంతో మంది మహిళలను విద్యావంతులను చేశారని కొనియాడారు. బాల్య వివాహాలు అరికట్టడంలో మరియు వితంతు వివాహాలు చేస్తూ మహిళల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మీనుగ మధు ప్రసాద్ కొ కన్వీనర్లు సాకే రమేష్, సాకే పురుషోత్తం, ట్రెజరర్ రాజశేఖర్, వార్డ్ మెంబర్ నిరంజన్ గౌడ్, రవి కుమార్ ఓబులేసు, గణేష్, ముస్తూరు రామాంజనేయులు, ఎర్రిస్వామి గుర్రం రామాంజనేయులు, మారెన్న పంచాయతీ సిబ్బంది గోపాలు వన్నూరుస్వామి నాగరాజు ఉరవకొండ ఎల్లన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మొక్కలు పంపిణీ

విశాలాంధ్ర - యాడికి : మండలంలోని రైతులకు మామిడి, అల్ల నేరేడు మొక్కలు శుక్రవారం యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలను రైతులు సంరక్షించుకోవాలన్నారు. ప్రతి రైతు తమ పొలాల్లో ఒక మొక్కను పెంచుకుంటే కాలుష్య నివారణ తగ్గి వర్షాలు కురుస్తాయన్నారు. వచ్చే వర్షాకాలంలో ప్రతి రైతుకు ఒక మొక్కను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో లు దామోదర్ నాయుడు, భీమేశ్వర్ రెడ్డి, రైతులు హరి, రఘు, ఐ టి డి పి అధ్యక్షుడు నరసింహ చౌదరి, తెలుగు యువత నాయకుడు నీలకంఠ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - రామగిరి : పేరూరు ఎంజెపి ఏపీ బీసీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో శుక్రవారం 199వ మహాత్మా జ్యోతిరావు పూలె జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.రామ కృష్ణ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలె కృషి అనేక రంగాలకు విస్తరించిందని, వాటిలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఎంతో కృషి చేసారని,అయన చేసిన కృషి కి గాను 1888లో" మహాత్మా "అనే బిరుదుతో సత్కరించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - పెనుకొండ : భారతదేశంలో మొట్టమొదటి సామాజిక ఉద్యమకారుడు సమాన హక్కుల సాధకుడు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు విద్య అవసరమని తెలియజేసిన భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమనికి పునాదులు వేసిన మహనీయుడు మహిళల హక్కుల కోసం మహిళల విద్య కోసం మొట్టమొదటిసారిగా దేశంలో పాఠశాలలు నెలకొల్పిన విద్య దాత మహాత్మ జ్యోతిబాపూలే అని శివరామకృష్ణ న్యాయవాది హైకోర్టు కొనియాడారు, ఈ కార్యక్రమంలో బాబు ప్రసాద్, రవికుమార్, నరసింలు, కొల్లాప్ప, తిరుపతయ్య, ఆంధ్ర్యూస్, శేషాద్రి కౌన్సిలర్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - బుక్కపట్నం : క్షయ, టీబి వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హెల్త్ ఎడ్యుకేటర్ రామన్న తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పాముదుర్తి గ్రామం క్షయ, టీబి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి రెండు వారాలకు మించి దగ్గు, బరువు తగ్గడం, రాత్రిపూట జ్వరము రావడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, క్షయ టీబీ వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ అయితే వారికి దగ్గరలో ఉన్న వారు కూడా వైద్య పరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ హబీబ్ భాష, వైద్య సిబ్బంది కీర్తి, సరిత, కమలాకర్, హరిత తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళ్లర్పించిన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని గూటిబైలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న వై మురళి (40)తిరుపతి స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. మండల విద్యాధికారి గోపాల్ నాయక్,గూటిబైలు ప్రధానోపాధ్యాయురాలు బి.శాంతమ్మ,ఎస్ పి కుంట హెచ్ ఎం శిరీషలు మృతుని స్వగ్రామం తలుపుల మండలం బండ్లపల్లిలో ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ల్యాబ్ రికార్డులు తనిఖీ

విశాలాంధ్ర - యాడికి : పెద్దపప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా మలేరియా అధికారి డి ఓబుల్ ఆదేశాను ప్రకారము శుక్రవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి చిగురుపాటి శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌లోని రికార్డులను మైక్రోస్కోపిక్ ఎలా పని చేయు చున్నది అని పరిశీలించి తనిఖీ చేశారు. అక్కడ ఎం ఎఫ్టు రిజిస్టరు ఎం ఎఫ్ 7. 8 డైరీని పెండెన్సీ చార్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి జ్వరంతో వచ్చిన ప్రతి ఒక్కరికి మలేరియా డెంగు టైఫాయిడ్ చికెన్ గున్యా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్ కు తగు సూచనలు సలహా లు ఇచ్చారు అనంతరం జూటూరు గ్రామంలో డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలు మేరకు ఫైలేరియా మీద నైట్ బ్లడ్ కలెక్షన్స్ పెద్దపప్పూరు గ్రామము ఈనెల 28, 30వ తేదీన జూటూరు గ్రామాలలో ఉంటుందని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు సూపర్వైజర్ ఎండీఎస్ వల్లి ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్ ఏఎన్ఎం నగీన ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైన కనుక పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ ఇవ్వబడుతున్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు తమ ఆధార్ కార్డు పదవ తరగతి హాల్ టికెట్ జిరాక్స్ కాపీలతో అడ్మిషన్ పొందవచ్చును. 2025 సంవత్సరం నుండి ప్రథమ సంవత్సరపు విద్యార్థులకు యంబైపీసీ నూతన కోర్సులు ప్రారంభమైనవి. ప్రథమ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు రెండవ సంవత్సరం తరగతులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి జరుగుతున్నాయి. పలు గ్రామాలకు వెళ్లి గూగూడు, కేశపల్లి, పప్పూరు గ్రామాలకు వెళ్లి తమ పిల్లలను నార్పల ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో చేర్పించాలని కోరారు. పాఠ్యపుస్తకాలు నోట్ బుక్‌లు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపల్ బాలప్ప తెలిపారు.